WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
20-01-2025



## థ్యాంక్యూ.. పొంగులేటి సార్

"ఏదులాపురం" మున్సిపాలిటీకి గ్రీన్ సిగ్నల్



02

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

● ఎస్పీ రోహిత్ రాజ్



**కొత్తగూడెం, జనవరి 18, మహా**: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆదివారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కొత్తగూడెం క్లబ్ లోని ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది స్థానికులు పాల్గొన్నారు. ముందుగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యను, పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

03



# ప్రణాళిక బద్ధంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం

- రాష్ట్ర అభివృద్ధి కోసం విద్యుత్ శాఖ అత్యంత కీలకం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 112 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

రాష్ట్రంలో ప్రజలకు ఒక ప్రణాళికబద్ధంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ట్రాన్స్ కో సంస్థలలో కొత్తగా ఎంపికైన 112 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమం ఖమ్మంలో ఘనంగా జరిగింది.

వివరాలు మెయిన్‌లో

## ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు

**మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి**

- పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన
- గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క



04

## శానిటరీ సూపర్‌వైజర్‌కు షోకాజ్ నోటీసు

**ఖమ్మం, జనవరి 19, మహా:** ఖమ్మం కార్పొరేషన్ లో పనిచేస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ ఎం. సాంబయ్య విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలపై ఆదివారం రాత్రి షోకాజ్ నోటీసు జారీ చేశారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

Follow: @ANNTELUGU
20-01-2025 | సోమవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్త గూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# థ్యాంక్యూ.. పొంగులేటి సార్



- 12పంచాయతీలతో కొత్త మున్సిపాలిటీ
- రెండు భాగాలుగా విడిపోయిన ఖమ్మం రూరల్ మండలం
- గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం
- 'పాలేరు'లో తొలి మున్సిపాలిటీగా రికార్డు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, కాంగ్రెస్ నేతలు



ఎన్నో ఏళ్ళ కల సాకారమైంది.. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నేరవేరింది.. అభివృద్ధి దిశగా అడుగులేస్తున్న పాలేరు నియోజకవర్గానికి మరో వరం లభించింది.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో 12 పంచాయతీలతో నూతన మున్సిపాలిటీగా రూపాంతరం అయ్యింది. అందుకు తెలంగాణ ప్రభుత్వం చట్టబద్దత కల్పించింది.. రాజ్య ముద్ర వేసింది.. ఫలితంగా 12 పంచాయతీలతో "ఏదులాపురం" పేరుతో నూతన మున్సిపాలిటీ ఏర్పడింది.. పాలేరు నియోజకవర్గ చరిత్రలో కొత్త మున్సిపాలిటీ ఏర్పడింది.. దీంతో అభివృద్ధి దిశగా పరుగుపెడుతున్న పంచాయతీలు మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.. ఫలితంగా 12పంచాయతీల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంబరాలు చేసుకుంటున్నారు..

**పాలేరు, జనవరి 19,మహా:** పాలేరు నియోజకవర్గానికి మరో వరం లభించింది..ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న తొలి మున్సిపాలిటీ ప్రకటన రానే వచ్చింది.. పాలేరు నియోజకవర్గం లోని ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం కేంద్రంగా కొత్త మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాజపత్రాన్ని విడుదల చేసింది జిల్లా కలెక్టర్ మజుమల్కాన్ సదురు శాఖకు 12 గ్రామ పంచాయతీలతో పాటు మ్యాప్ డ్రాప్ తయారుచేసి ఫైనల్ అప్రూవల్ కోసం పంపారు 12 పంచాయతీలతో నూతన మున్సిపాలిటీ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలో మొత్తం ఐదు నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో నాలుగు నియోజకవర్గాల్లో మున్సిపాలిటీలు ఉన్నాయి. ఒక్క పాలేరు నియోజకవర్గంలో మాత్రమే మున్సిపాలిటీ లేదు. అయితే నియోజకవర్గంలో మున్సిపాలిటీ ఉండాలనే ఆలోచన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలం పరిధిలో ఉన్న పన్నెండు పంచాయతీలను ఏకం చేసి ఏదులాపురం పేరుతో మున్సిపాలిటీ ఏర్పాటుకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన చేశారు. ఖమ్మం రూరల్ మండలం పరిధిలో ఉన్న బారుగూడెం, గొల్లగూడెం, గుదిమళ్ల, చిన్న వెంకటగిరి, ఏదులాపురం, గుర్రాలపాడు, మద్దులపల్లి, ముత్తగూడెం, పెద్ద తండా, పోలేపల్లి (పార్టు), పల్లెగూడెం (పార్టు), తెల్దారుపల్లి గ్రామాలు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. గతంలో పది పంచాయతీలే అనుకున్నప్పటికీ కొత్తగా బారుగూడెం, తెల్దారుపల్లి గ్రామాలనూ నూతన మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకొస్తూ ముసాయిదా(డ్రాఫ్ట్)ను రూపొందించారు. వీటితోపాటు పల్లెగూడెం, పోలేపల్లి గ్రామాలకు సంబంధించిన కొన్ని కాలనీలను కలిపి ప్రతి పాధన చేశారు. దీంతో రాష్ట్రమంత్రి వర్గం, అసెంబ్లీ నూతన మున్సిపాలిటీ ఏర్పాటుకు ఆమోదించింది. అనంతరం గవర్నర్ కు పంపించగా ఆయన ఆమోదించడంతో ప్రభుత్వం గెజిట్‌ను శుక్రవారం విడుదల చేసింది. ఇందుకు సంబంధించి బ్లూప్రింట్‌ను ప్రభుత్వం ఆమోదం కోసం కలెక్టర్ కార్యాలయానికి పంపించింది. ప్రస్తుతానికి మండలంలో 31 గ్రామపంచాయతీలు ఉండగా.. మరో నాలుగు పంచాయతీల ఏర్పాటుకు కొద్ది రోజుల్లోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 12 పంచాయతీలు మొత్తం 56,647 జనాభా ఉంది ఇది ప్రస్తుతం లక్షకు దాటింది

**'పాలేరు'లో తొలి మున్సిపాలిటీగా..**

పాలేరు నియోజకవర్గంలో ఏర్పడే తొలి మున్సిపాలిటీ "ఏదులాపురం" చరిత్రలోకిఎక్కింది. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో మున్సిపాలిటీలు ఉన్నప్పటికీ కేవలం పాలేరు నియోజకవర్గంలో మాత్రమే లేదు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇప్పుడు ఏదులాపురం మున్సిపాలిటీ.. పాలేరు నియోజకవర్గంలో తొలి మున్సిపాలిటీ అవతరించనుంది. దీంతో ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ మున్సిపాలిటీలు ఉన్నట్లవుతుంది. అయితే ఏదులాపురం మున్సిపాలిటీతోపాటు మరికొద్ది రోజుల్లోనే ఎం.వెంకటాయపాలెం కేంద్రంగా మండలం అవతరించే అవకాశం కన్పిస్తోంది. ఇప్పటికే అక్కడ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు సైతం ప్రతిపాదనలు వెళ్లాయి.

**అభివృద్ధి దిశగా అడుగులు..**

ఖమ్మం రూరల్ మండలం ఖమ్మం కార్పోరేషన్ కు అత్యంత దగ్గరగా ఉంది.. నగరంలో ఒక భాగమైన రూరల్ మండలం జనాభా పెరగడంతో పాటు గడిచిన పదేళ్ళలో ఎనలేని అభివృద్ధి సాధించింది. ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చాలా ముందండగా, బిగ్ బిజినెస్ ఏరియాగా గుర్తింపు పొందిింది. అనేక కంపెనీలు ఆ ఏరియాలో వ్యాపారాలు చేస్తున్నాయి. దీంతో పాటు జాతీయ రహదారుల కూడలిగా కూడా అవతరిస్తుంది. ఇప్పటికే ఖమ్మం రూరల్ మీదుగా కోదాడకురవి గ్రీన్‌ఫీల్డ్ హైవే,సూర్యాపేటదేవరపల్లి హైవే, నాగ్‌పూర్అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేలు వెళ్తున్న విషయం విదితమే. వీటి నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అంతే కాకుండా నూతన మున్సిపాలిటీ ఏర్పాటైతే రాజకీయ ముఖచిత్రం మారడంతోపాటు అనేక అభివృద్ధి అంశాలలో ముందుకు దూసుకుపోయే అవకాశముంది.

**నూతన మండలంగా ఎంవీ పాలెం"..**

ఖమ్మం రూరల్ మండల పరిధిలో మొత్తం 31 పంచాయతీలు ఉన్నాయి. గతంలో పెద్దతండా, ఏదులాపురం, గుర్రాలపాడు, గుదిమళ్ల, వెంకటగిరి గ్రామాలు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసీ)లో విలీనం కావడంతో రఘునాథపాలెం మండలంలోని కామంచికల్, పడమటితండా, జాన్‌బాద్‌తండాలను ఖమ్మం రూరల్ మండలంలోకి తీసుకొచ్చారు. అనంతరం విలీన పంచాయతీల పరిధిలోని ప్రజల కోరిక మేరకు కార్పొరేషన్ నుంచి విడిపోయి తిరిగి ఖమ్మం రూరల్ మండలం పరిధిలోకి వచ్చాయి. దీంతో ప్రస్తుతం 28 పంచాయతీలకు తోడు మరో మూడు పంచాయతీలైన పడమటితండా, కామంచికల్, దారేడు.. ఖమ్మం రూరల్ పరిధిలోకి వచ్చాయి. దీంతో లక్షమంది ఓటర్లకు పైబడిన మండలంగా ఖమ్మం రూరల్ అవతరించింది. అయితే మండల విస్తీర్ణం భారీగా పెరగడంతో మరో మండల కేంద్రం గానీ, విలీన పంచాయతీలతో కూడిన గ్రామాలను మున్సిపాలిటీగా గానీ ఏర్పాటు చేయాలని గత కేసీఆర్ ప్రభుత్వంలో చర్చ జరిగింది.

**మంత్రి పొంగులేటి కృషితో**

జూలై 2024లో పాలేరు ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూరల్ మండలం నూతన మున్సిపాలి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాశారు అందులో భాగంగానే రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ కమీషనర్ అండ్ డైరెక్టర్ నూతన మున్సిపాలిటీకి కావాల్సిన ప్రపోజల్ పంపారుతో చకచక మున్సిపాలిటీ కావాల్సిన అన్ని రకాల డాక్టర్లను అధికారులు స్పందించారు మున్సిపాలిటీకి ప్రకటించింది ఏది ఏమైనా పాలేరులో సైతం నూతన మున్సిపాలిటీ ఏర్పాటుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో నెరవేరిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంబరాలు చేస్తున్నారు..




## స్థానిక సంస్థల ఎన్నికలలో కుమ్మర్లకు ప్రాధాన్యత కల్పించాలి




**నేలకొండపల్లి, జనవరి 19 మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో కుమ్మర్ల కు ప్రాధాన్యత ను కల్పించాలని సంఘం మండల అధ్యక్షురాలు కొలిపాక నాగమణి కోరారు. అన్ని రాజకీయ పార్టీలలో తమ సంఘంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ ల స్థానాలలో అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల తో పాటు, రాజకీయ పార్టీల హోదాలలో, ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను ఇచ్చి హోదా కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల ను' కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షుడు కొలిపాక వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ తిగుళ్ల అనిల్, కోశాధికారి జీ.ఉపేందర్, కార్యదర్శి తిగుళ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



**పాలేరు, జనవరి 19,మహా:** మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలందరికి ఇన్ టైమ్ లో సేవలందించాలని కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ సూచించారు. ఆదివారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న మీసేవ కేంద్రాన్ని తహసీల్దార్ కరుణశ్రీ అకస్మీకంగా తనిఖీ చేశారు. కంప్యూటర్ లోని రెవెన్యూ యాప్ లను పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులను ఆన్ లైన్ చేశారని మీసేవ కేంద్రం ఇంచార్జ్ ఐతగాని రమేష్ ను అడిగి వివరాలను తెలుసుకున్నారు. మీసేవ కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పథకాల గురించి అవగాహణ కల్పించాలని, సమస్యను అడిగి తెలుసుకుని, ఆ సమస్య పరిష్కారం అవుతుందా..? లేదా వాళ్ళకు అర్థమైయ్యేటట్లు చెప్పాలని సూచించారు. అలాగే ఆన్ లైన్ లో చేసిన ఫామ్ ను కచ్చితంగా ఆయా కార్యాలయాల్లో ఇవ్వాలని, దరఖాస్తు చేసిన తరువాత నెలల తరబడి పెండింగ్ ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని తెలిపారు. ఆన్ లైన్ చేసిన దరఖాస్తులను ఇన్ టైమ్ లోనే పూర్తి చేస్తామన్నారు. మీసేవ కేంద్రాల్లో చాలా చోట్ల దరఖాస్తు దారుల నుంచి ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నట్లు ఇతర ప్రాంతాల నుంచి ఆరోపణలు ఉన్నాయని, అలాంటి పరిస్థితి మన మండలంలో రావోద్దని అన్నారు. అందుకే ప్రతి మీసేవ కేంద్రం నిర్వాహకులు కచ్చితంగా బాధ్యతగా, జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం సిటి, జనవరి 19, మహా:** ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన 84మంది లబ్ధిదారులకు రూ. 30లక్షల 78వేలు విలువ చేసే చెక్కులను అందించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నగేష్ గౌడ్, రామసహాయం అరవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాంరెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్లావత్ రవి, ఉప్పునూతల నాగేశ్వరరావు, చీమ్లా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**• ఎస్పీ రోహిత్ రాజ్**



మొదటి పేజీ తరువాత

అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో చేయవల్సిన మార్పుల గురించి, ట్రాఫిక్ సిగ్నల్స్, నిరంతర పనితీరు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండి జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా నూతనంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు సమకూరు



స్తామని అన్నారు. వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు మరియు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు. అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని చెప్పారు. అనంతరం జాతి రోడ్డు భద్రత మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

# మంచి నీటి ట్యాంకు శుభ్రతలేమీ పై ప్రజల ఆందోళన





**మధిర రూరల్, జనవరి 19, మహా:** మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బంజారా కాలనీలోని నీటి ట్యాంకు గత మూడు నెలలుగా శుభ్రం చేయడం జరగకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకు శుభ్రం చేయకపోవడంతో నీరు అపరిశుభ్రంగా వస్తుండటంతో తాగటానికి అనువుగా ఉండడం లేదని వారు ఆరోపించారు. మినరల్ వాటర్ కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత తమకు లేదని, గత్యంతరం లేక ట్యాంకు నీరే తాగవలసి వస్తోందని ప్రజలు వాపోయారు. ఈ పరిస్థితి తమ ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉందని, ఆస్పత్రి ఖర్చులు భరించే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నామని వారు వివరించారు. బంజారా కాలనీకి సరఫరా అవుతున్న నీటిని రక్షితంగా అందించేందుకు ట్యాంకు వెంటనే శుభ్రం చేయాలని ప్రజలు మధిర మున్సిపాలిటీ అధికారులను కోరుతున్నారు.

**తారీఖులు నమోదు చేయకపోవడం పై ప్రజల అసంతృప్తి**

ట్యాంకును శుభ్రం చేసిన తేదీ, తదుపరి శుభ్రం చేయవలసిన తేదీని ట్యాంకు పిల్లర్లపై నమోదు చేయాలని నియమాల ప్రకారం ఉంది. అయితే, శుభ్రత సిబ్బంది ఈ విధానాన్ని పాటించకపోవడం వల్ల ప్రజలకు అపరిశుభ్ర నీటి సమస్య తలెత్తుతున్నదని వారు తెలిపారు. ఇకనుండి శుభ్రత ప్రక్రియ తగిన సమయానికి నిర్వహించాలని, తారీఖులను స్పష్టంగా నమోదు చేయాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. మధిర మున్సిపాలిటీ అధికారులు తక్షణ చర్య తీసుకొని బంజారా కాలనీ ప్రజలకు రక్షిత నీరు అందేలా చూడాలని ప్రజలు ఒకటైన స్వరంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆశయం,పట్టుదల విజయానికి కీలకం



**బోనకల్, జనవరి 19, మహా:** ఆశయం కోసం నిరంతరం ప్రయత్నం చేయడమే విజేతల లక్షణమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ఏది అసలైన విజయం అనే అంశంపై సెమినార్ లో పల్లా కొండలరావు మాట్లాడుతూ అనుకున్నది సాధించడమే విజయం అయితే చెడు అనుకుని సాధిస్తే నిరర్థక విజయం అవుతుందన్నారు. ఫలితంతో సంబంధం లేకుండా నిరంతరం ప్రయత్నం చేయడం ఆశయం ఉన్నవారికి మాత్రమే సాధ్యం అవుతుందని చెప్పారు. పని చేస్తే ఏదో ఒక ఫలితం వస్తుందన్నారు. ఫలితం అనుభవాన్ని ఇవ్వాలే తప్ప దిగులును పెంచకూడదన్నారు. గెలిస్తే మరో గెలుపు కోసం, ఓడితే తిరిగి గెలవడం కోసం పని చేయాలని తెలిపారు. ఆశకు గమ్యం ఉంటే ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుందన్నారు. వారసులకు ఆస్తి కంటే ఆశయాన్ని వారసత్వంగా పంచాలన్నారు. ఆశయం కోసం పని చేసేవారికి గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించే శక్తి వస్తుందన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థను సాధించే ఆశయం కోసం పని చేసే శక్తులు ఐక్యంగా పని చేస్తే అసలైన విజయం గురించి తెలుసుకోవడంతోపాటు ప్రతి రోజూ ఆనందంగా జీవించడం సాధ్యం అవుతుందని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి కుక్కల కోటేశ్వరరావు వివరించారు. సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, బోయినపల్లి కొండలరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, గుగులోతు రామకృష్ణ, గురవయ్య, బోయినపల్లి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

Follow: @ANNTELUGU
20-01-2025 | సోమవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మహిళ ఎదుగుదల ఓర్వలేవ

## తాత మధు పై మండిపడిన దొబ్బల సౌజన్య



**ఖమ్మం సిటి, జనవరి 19, మహా:** మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మల్లు నందిని విక్రమార్క పై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల ఆయనకున్న వక్రబుద్ధి బయట పడిందని స్పష్టం చేశారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది. అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు. భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు. ప్రజలు మీ పై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని, బలుసు లక్ష్మి ,బిక్కిసాని స్వరూప, గుంటి భవానీ, చంద్రకళ, గొడుగు రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక తదితరులు పాల్గొన్నారు

# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు



**ఎర్రుపాలెం, జనవరి 19 , మహా:** ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించినారు. ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ



పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామసభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన లో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

## సమీక్ష సమావేశంలో తాహాసిల్దార్ పున్నం చందర్

బోనకల్, జనవరి 19 ,మహా: రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం చేపట్టనున్న గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలని మండల తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి అధికారులను ఆదేశించారు.ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో పథకాలకు సంబంధించి గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ పథకాల విధివిధానాలను గ్రామసభలో చదివి వినిపించి అర్హులను మాత్రమే ఆయా పథకాలకు ఎంపిక చేయాలని సూచించారు. గ్రామసభ విషయాన్ని ముందుగానే ఆయా గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. కొన్ని పథకాలకు అర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రాధాన్యత ప్రకారం మొదటి విడతలో లబ్ధిదారులకు ఆయా పథకాల వర్తింపజేస్తామన్నారు.



పథకాలకు అర్హులు ఎంపిక ప్రక్రియ నిరంతరం జరుగుతుందని,రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని గ్రామసభల్లో తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి



మేధావులసంఘీభావసదస్సు

**ఖమ్మం, జనవరి 19:మహా:** ఎస్సీ వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందే అని పలువురు ప్రముఖ వక్తలు ఖమ్మాలో నిర్వహించిన *"ఎస్సీ వర్గీకరణ మేధావుల సంఘీభావ సదస్సు"*లో అభిప్రాయపడారు. ఈ సదస్సు జాషువా సాహిత్య వేదిక, స్పర్శ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల జెఏసి, తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో ఖమ్మనలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగింది. సదస్సులో పాల్గొన్న పలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ, "ఎస్సీ వర్గీకరణ మాల, మాదిగల మధ్య గొడవ కాదని అన్నారు. కొంతమంది ఈ సమస్యను వర్గ సంఘర్షణగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అట్టడగు వర్గాలకు సమానంగా ఫలాలు దక్కాలని చెప్పారు. అందుకే ఎస్సీ లోని అన్ని వర్గాలకు వారికి అనుగుణంగా



రిజర్వేషన్లు అందాలని పేర్కొన్నారు. మాల, మాదిగలు రెండూ అణగారిన వర్గాలని గుర్తించి, ఒకరికొకరు విభజించకుండా సమైక్యంగా పోరాడాలని సూచించారు. 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్నపోరాటం ఎంతో ప్రస్తుతమైనది, అందరూ దీన్ని మద్దతు ఇవ్వాలని వక్తలు అన్నారు. సదస్సులో పలువురు ప్రముఖ నాయకులు, కూలి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు తమ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, చోటే బాబా, కోట రాంబాబు, బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు, సిపిఎం నుండి ఎం. సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి అవునూరి మధు, ఆప్ నుండి ఎన్. తిర్మల్, పిఆర్‌టియు నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. vసదస్సు సందర్భంగా జాషువా సాహిత్య వేదిక జిల్లా కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు, దేవిరెడ్డి విజయ్, జాషువా సాహిత్య వేదిక సభ్యులు కోంఢ్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, గద్దపాటి శ్రీనివాస్ తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సదస్సు అనంతరం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనే హితవు పలికారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పండి

లింగాల కమల్ రాజు

**పాలేరు, జనవరి 19: మహా:** కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు. ఆదివారం బిఆర్ఎస్ ముదిగొండ మండల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరు. సందర్భంగా వారు మాట్లాడుతూ "కాంగ్రెస్ ఎన్నికల ముందు అందరికీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కొందరికే పథకాలను పరిమితం చేస్తోంది. ఇది ప్రజా వ్యతిరేక ధోరణి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయాన్ని సాదించాలి," అని పిలుపునిచ్చారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ, "కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్ని నిలిపివేస్తూ, రైతులు, పేదల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ పై ప్రతి కార్యకర్త పోరాటం చేయాలి," అని చెప్పారు. పమ్మి గ్రామంలో జరిగిన ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామస్థాయిలో అభివృద్ధి, పార్టీ బలపరిచే మార్గాలపై చర్చించారు. స్థానిక నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున ముందుకు రావాలని ఆకాంక్షించారు. పమ్మి గ్రామ అధ్యక్షులు తాటికొండ ఉపేందర్ కుమారుని అన్నప్రసన్న వేడుకలో నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం వెంకట్, బిఆర్ఎస్ నాయకులు బంక మల్లయ్య, కోయ రమేష్, పచ్చ సీతారామయ్య, పాము సిల్వరాజు తదితరులు పాల్గొన్నారు. "రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని ఎండగడుతూ ప్రజల సంక్షేమం కోసం మద్దతు కల్పించాలి," అని నేతలు పిలుపునిచ్చారు.

# రోటరీ నగర్ వీధి వ్యాపార ప్రాంగణం పర్యవేక్షణ



**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 19:** ఖమ్మం రోటరీ నగర్ ప్రాంతంలోని వీధి వ్యాపార ప్రాంగణాన్ని ఆదివారం మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ,అసిస్టెంట్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వ్యాపారులకు అనుసరణీయమైన సూచనలు చేశారు. రోడ్డు పై కూరగాయలు, పండ్లను విక్రయిస్తున్న వ్యాపారులను గుర్తించి, రోడ్డు సౌకర్యం కోసం వారి వ్యాపారాలను మార్కెట్ ప్రాంగణానికి మళ్లించాలని ఆదేశించారు. మార్కెట్ ప్రాంగణాన్ని స్వచ్ఛంగా ఉంచుతూ, వ్యాపార కార్యకలాపాలకు సిద్ధంగా ఉంచేలా శుభ్రత పనులు చేపట్టారు. కమిషనర్ మాట్లాడుతూ, "రోడ్డు పై వ్యాపారం కారణంగా ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. అందుకే మార్కెట్ ప్రాంగణాన్ని సక్రమంగా ఉపయోగించి వీధి వ్యాపారులకు, పౌరులకు అనుకూలత కల్పించాల్సిన అవసరం ఉంది," అని చెప్పారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రపరచి, వ్యాపార కార్యకలాపాల నిర్వహణకు సిద్ధం చేశారు. రోటరీ నగర్ పరిసరాల్లోని రోడ్డు వాడకం గందరగోళం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు. ప్రాంత ప్రజలు ఈ మార్పులను స్వాగతించాలని, శుభ్రత పట్ల అవగాహన పెంపొందించుకోవాలని కమిషనర్ సూచించారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
20-01-2025 | సోమవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్త గూడెం


# ప్రారంభమైన పోలీసు క్రీడా పోటీలు


- క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, జనవరి 19, మహా:** క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ 2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత పోలీసు క్రీడాకారుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్ ,వైరా ,కల్లూరు సబ్ డివిజన్ల సివిల్ పోలీసులు, ట్రాఫిక్, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఫోర్స్, స్పెషల్ వింగ్స్ స్టాఫ్ మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల పాటు జరగనున్నాయి. పురుషులకు 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ, షాట్పుట్, డిస్కస్త్రో, జావెలిన్, హైజంప్, లాంగ్జింప్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, 4x400 రిలే, 4x100 రిలే విభాగాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు వాలీబాల్ పురుషుల విభాగంలో ఖమ్మం టౌన్ వర్సెస్ కల్లూరు టీమ్ ప్రారంభ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు



తూ శారీరకవ్యాయమం, క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని, పోలీస్ శాఖలో మానసికంగా శారీరక సామర్థ్యాన్ని కలిగి వుంటేనే సమాజ సేవలో రాణిస్తారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నూతన ఉత్సాహాన్నిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. పోలీస్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జోనల్, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోలీస్ క్రీడలలో విజయం సాధించాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను బలి పశువులు చేయకండి

కొండపర్తి గోవిందరావు హెచ్చరిక

**కొనిజర్ల , జనవరి 19 , మహా:** ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోతే చూస్తూ ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవింద రావు, జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ ప్రభుత్వాలను తీవ్రంగా హెచ్చరించారు. చిన్న గోపతి గ్రామంలో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం రైతుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపించకపోవడం బాధాకరమని వారు వ్యాఖ్యానించారు. రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రస్తావిస్తూ పంటల భీమా పథకం తక్షణమే అమలు చేయాలని, వ్యవసాయ రంగానికి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో 50% నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా, చీడపీడలతో పాటు తుఫానులు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటల రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు ఆరోగ్య భద్రత, వృద్ధాప్య పెన్షన్, పంట పొలాలకు రహదారుల సౌకర్యం కల్పించడంతో పాటు, ఎకరానికి రెండు లక్షల రూపాయల పావలా వడ్డీ రుణాలను బ్యాంకులు అందజేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భూ సమగ్ర సర్వే ద్వారా సాదా కాగితం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, రుణాల కోసం బ్యాంకులు, భూ సమస్యల కోసం రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగే రైతుల ఇబ్బందులను తొలగించాలని సూచించారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా మాటలతో కాలం గడపడం దుర్మార్గమని, అన్నం పెట్టే రైతన్నను పట్టించుకోవడంలో పాలకులకు కనీస దృష్టి లేదని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో రైతుల శ్రేయస్సు కోసం పాలన సాగించాలంటే మాటలు కాకుండా



కార్యాచరణ చూపాలని వారు అన్నారు. గ్రామగ్రామాన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాన్ని బలోపేతం చేయాలని వారు రైతులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, దేరంగుల లక్ష్మయ్య, గుడ్డుగొర్ల శ్రీను, బండారు కోరువీరు తదితరులు పాల్గొన్నారు. మహాసభలో గ్రామ రైతు సంఘం అధ్యక్షుడిగా గుడ్డుగొర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా దేరంగు లక్ష్మయ్యతో పాటు 11 మందితో కమిటీని ఎన్నుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**ఖమ్మం సిటి, జనవరి 19: మహా:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగిన ప్రజా సంఘాల సదస్సులో రైతు సంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, అధ్యక్షులు కళ్యాణ వెంకటేశ్వరరావు కీలక ప్రసంగాలు చేశారు. కార్మికుల హక్కులు, రైతుల గిట్టుబాటు ధరలు, ఆడపిల్లల భద్రత, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటి సమస్యలపై మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తామని చేసిన ప్రకటనలు అమలు కాకపో



వడం వల్ల పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల బాధలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని చేసిన హామీలు నెరవేరలేదని, కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. నల్ల చట్టాలపై రైతుల పోరాటానికి మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు. రైతు సంఘం నాయకుడు జగజ్జిత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, నిర్లక్ష్య వైఖరిని తక్షణం మారించాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతులపై లాఠీచార్జి, భాష్పవాయు ప్రయోగాలు ప్రభుత్వ దమనకాండకు నిదర్శనమని విమర్శించారు రాబోయే కాలంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలనుసమీకరిస్తూహక్కులసాధనకోసంసమగ్ర పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాసరావు, ఎం.ఏ.జబ్బర్, షేక్ వీరామీరా, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, బండారు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం నిత్యవసర సరుకులు పంపిణీ

**నేలకొండపల్లి, జనవరి 19 మహా:** ఎన్టీఆర్, జీవీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. నేలకొండపల్లి మండలం లోని ఆచార్ల గూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంకు రెండు నెలల కు సరిపడ నిత్యవసర సరుకులను సేవా సమితి ప్రతినిధులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...సేవా సమితి ' ఆధ్వర్యంలో మారుమూలలలో కూడ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నిరుపేదలకు అండగా నిలువనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు సమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కార్యచరణ ను



రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురిజాల వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్, పసుపులేటి సతీష్, సత్యాల గోపి, పార్థు, పసుపులేటి శివ తదితరులు పాల్గొన్నారు.

# జాబితాలో అనర్హులు ఉంటే ఆధారాలతో ధరఖాస్తులు చేయాల్సిందే



**నేలకొండపల్లి, జనవరి 19 మహా:** సంక్షేమ పథకాలకు సంబంధించిన జాబితాలో పేర్లు రానీ వారు గ్రామ సభలో వద్ద ఏర్పాటు చేయనున్న హెల్ప్ డెస్క్ లో దరఖాస్తులు అందించాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో ఆదివారం పంచాయతీ కార్యదర్శుల తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పథకాలకు దరఖాస్తులు ఇవ్వలేని వారికి మరో సదావకాశం కల్పించారని అన్నారు. ప్రతీ పంచాయతీ వద్ద జరిగే గ్రామ సభల వద్ద నే హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబితాలో ఉన్న అర్హుల నుంచి బ్యాంకు ఖాతాల నెంబర్లు, ఆధార్కార్డుల నెంబర్లు, సేకరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాలుగు సంక్షేమ పథకాల కు లబ్ధిదారుల గుర్తింపు సర్వే సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే గ్రామ సభలకు అన్ని సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్ ఇవ్వలేని పక్షంలో గ్రీవెన్స్ లో దరఖాస్తులు అందించాలని సూచించారు. దరఖాస్తుల ను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. పథకాలకు సంబంధించిన జాబితాలో అనర్హులు ఉంటే వారి పై అభ్యంతరాలు తెలిపే వారు ఖచ్చితంగా ఆధారాలతో దరఖాస్తు చేయాల్సిందేనని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జె.మానిక్రావ్, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు , బీ.రవి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక

## తహసిల్దార్ రాంబాబు వెల్లడి

**మధిర రూరల్, జనవరి 19:మహా:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తహసిల్దార్ రాంబాబు తెలిపారు. ఆదివారం తహసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 23 వరకు మున్సిపాలిటీలో వార్డుల వారీగా, మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.వారు వివరిస్తూ, నాలుగు ముఖ్య పథకాలు పై వివరాలు అందించారు. రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని, కుల గణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న 1190 మంది మండలంలో, 756 మంది మున్సిపాలిటీలో రేషన్ కార్డులు అందిస్తారని తెలిపారు. ఈ పథకం ద్వారా పంట చేసిన రైతులకు సంవత్సరానికి రెండు విడతలలో 12,000 రూపాయల సాయం అందించబడుతుందని, మండలంలో మొత్తం 40 వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది ఎకరాల పంట ఉన్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కార్డు ఉన్న కూలీలకు, 202324 సంవత్సరంలో నెలలో కనీసం 20 రోజులు పని చేసిన వారికి 6,000 రూపాయలు సంవత్సరానికి రెండు సార్లు అందించే పథకాన్ని వివరించారు. ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు అధికారులు వెళ్లి సర్వే చేసి, గ్రామ సభలో అర్హులైన వారిని ఎంపిక చేయడం జరిగిందని వెల్లడించారు.

# ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్సీ తాతా మధు మల్లు నందిని విక్రమార్క పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి
- మధిర నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నేతలకు మతిభ్రమించింది
- యువజన కాంగ్రెస్ నాయకులు:ఉమ్మినేని రమేష్



**బోనకల్,జనవరి 19,మహా:** ప్రజా ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్ ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాల విషయంలో ఎవరూ అపోహపడద్దని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు.జనవరి 26 నుండి నాలుగు పథకాలు (రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) ప్రజా ప్రభుత్వం అందిస్తుంది.ఇది నిరంతర ప్రక్రియ..కులగణన జాబితాలో ఉన్నా లేకున్నా అర్హత ఉన్న వాళ్లకు రేషన్ కార్డులు.. ప్రజాపాలన,గ్రామ సభల్లో పెట్టుకున్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని.. పరిమితి లేకుండా అర్హులకు రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల పథకాలు ప్రజా ప్రభుత్వం ద్వారా ఇవ్వబోతున్నామని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్ తెలిపారు.

**అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండే వ్యక్తి మల్లు నందిని విక్రమార్క**

గత పది ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్ అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పై శనివారం తాతా మధు చేసిన వ్యాఖ్యల వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండే వ్యక్తి నందిని విక్రమార్క అన్నారు.అమ్మ ఫౌండేషన్ ద్వారా సమాజంలో ఎందరికో సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. మీలా ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని దోచుకోలేదని ఘాటుగా విమర్శించారు. అందుకనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎక్కడ ఉంచారో ఒక్కసారి తెలుసుకోవాలని హితవు పలికారు. మహిళలపై మీకు మీ పార్టీ నాయకులకు ఏ విధంగా గౌరవం ఉందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ఒక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుటుంబానికి రక్షణ కల్పిస్తున్న పోలీస్ యంత్రాంగాన్ని విమర్శిస్తున్న మీకు రాజకీయంగా ఎంత పరిజ్ఞానం ఉందో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.మధిర నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చేయగల దమ్మున్న నాయకున్ని అసెంబ్లీకి పంపించారు,తమ నాయకుడు రాష్ట్రస్థాయిలో ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా మధిర ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటి ఉండి,వారికి కావలసిన పనులను శరవేగంగా పరుగులు పెట్టిస్తుంటే చూసి ఏం చేయాలో తెలియక మతిభ్రమించి మాట్లాడుతున్నారా అని రమేష్ విమర్శించారు.



# ప్రభుత్వ హాస్పిటల్ లో కాన్పుల సంఖ్య పెంచాలి

## డి.ఎం అండ్ హెచ్.ఓ డా. కళావతి బాయ్

**ఎర్రుపాలెం, జనవరి 19: మహా:** ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బానోతు కళావతి భాయ్ అన్నారు. ఆదివారం మండల పర్యటనలో భాగంగా పీహెచ్ సి బనిగండ్లపాడు వెళ్లే మార్గమధ్యలో ఆకస్మికంగా మండల పరిధి లోని దెందుకూరు పీహెచ్ సి ను సందర్శించి అక్కడి సిబ్బంది పనితీరు, హాజరు వివరాలు, పీహెచ్ సి కి వచ్చే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్శనలో డాక్టర్ కళావతి బాయ్ పీహెచ్ సి లో ఉన్న సదుపాయాలను పరిశీలించి, డెలివరీ రూమ్ లో ఉండాల్సిన పరికరాలు, శానిటేషన్ పరిస్థితి, ఫీల్డ్ సిబ్బంది పనితీరు, టార్గెట్ అచీవ్మెంట్లను 100% పూర్తి చేయాలని పీహెచ్ సి వైద్య అధికారి డా. బి. సాయి పృథ్వీ రాజ్ నాయక్ పీహెచ్ సి సిబ్బందికి పలు సూచనలు చేసారు. అంతేకాదు, డాక్టర్ కళావతి బాయ్ ప్రభుత్వ హాస్పిటల్ లో కాన్పుల సంఖ్యను పెంచాలని సూచించారు, దీనివల్ల ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్, రెండవ వైద్యురాలు చెరుకూరి దివ్యశృతి, సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, మధిర 1 సబ్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ గుర్రం శ్రీనివాస రావు, పీహెచ్ సి నర్సింగ్ ఆఫీసర్స్ రజిని, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గోకినేపల్లిలో రైతు భరోసా సర్వే



**ముదిగొండ జనవరి 19(మహా న్యూస్ ):** మండలపరిధిలో గోకినేపల్లి గ్రామంలో రైతుభరోసాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాగులో లేని భూములపై విస్తృతంగా సర్వే నిర్వహించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న రైతు భరోసా నిధులను వ్యవసాయ యోగ్యమైన భూములకే వేస్తామని ప్రకటించిన విషయము విధితమే. ఈనేపథ్యంలో అధికారులు వ్యవసాయేతర భూములపై మండలంలో గత మూడు రోజుల నుండి క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే నిర్వహిస్తున్నారు.సాగుకు యోగ్యమైన భూములతోపాటు, సాగు చేయని భూముల నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వ్యవసాయ శాఖ మండల అధికారి టి వేణు యాదవ్ తెలిపారు.